# 24

# "శ్రమ అనుభవించుట మేలని యెంచడం"

## (11:23-29)

మనందరము నిర్ణయాలు తీసుకుంటుంటాము. కొన్ని అంతగా ప్రాముఖ్యమైనవి కావు. మరికొన్ని ఎంతో ప్రాముఖ్యమైనవి. హెబ్రీ పత్రిక ఎవరినుద్దేశించి వ్రాయబడిందో ఆ క్రైస్తవులు కూడ ఒక నిర్ణయం తీసుకోవడంలో ఎంతో సతమతమవుతున్నారు. అది - క్రైస్తవ్యంలోనుండాలా లేక యూదా మతంలోకి తిరిగి వెళ్ళాలా అని! అటువంటి వారికి వారు అభిమానించే ఒక వ్యక్తి గురించి గ్రంథకర్త చెప్తున్నాడు. దేవుని చిత్తాన్నే చేయుటకు అతడు కూడ ఒక ప్రాముఖ్య నిర్ణయం తీసుకున్నాడు.

### దేవున్ని అనుసరించుటకు మోషే తీసుకున్న నిర్ణయం

**అంతకు పూర్వపు సంఘటనలు**

ఫరో ఆజ్ఞ ఉన్నా కూడ (నిర్గమకాండము 1), మోషే తల్లిదండ్రులు అతన్ని చంపక, అతన్ని దాచిపెట్టారు (నిర్గమకాండము 2:1, 2; హెబ్రీయులకు 11:23). అతని తల్లి అతన్ని జమ్ము పెట్టిలో ఉంచి నైలునదిలో వదలగా ఫరో కుమార్తె అతన్ని కనుగొన్నది (చూడు నిర్గమకాండము 2:3-10). ఫరో యొక్క వైభవంలో అతడు పెరిగాడు (చూడు అపొస్తలుల కార్యములు 7:22).

**నిర్ణయ సమయం**

మోషే పెద్దవాడయినప్పుడు అతడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది. చూడడానికి ఇది కష్టతర నిర్ణయంగా అన్పించదు. ఐగుప్తు యొక్క సర్వసంపదలను అతడు అనుభవించవచ్చు లేదా హీనస్థితిని అతడు ఎన్నుకోవచ్చు. తనను తాను బానిసలైన ఇశ్రాయేలీయులతో సమము చేసుకోవచ్చు. మోషే యొక్క సంచలనాత్మక నిర్ణయం గురించి హెబ్రీయులకు 11:24-27 తెలియజేస్తుంది. మూడు ముఖ్య పదములను చూడండి:

"ఒప్పుకొనలేదు": ఒకానొక స్థలంలో, సమయంలో ఫరోకు, అతనికి తల్లి అయిన ఫరో కుమార్తెకు అతడు "లేదు" అని చెప్పాడు.

"ఎంచుకున్నాడు": మోషే పాప భోగము కంటే శ్రమ మేలననుకున్నాడు, ధనముకంటె నింద భాగ్యమని ఎంచుకున్నాడు.

"విడిచిపోయెను": "వదులుకున్నాడు"[1] (27 వ.) అని KJVలో ఉంది. మోషే నిర్ణయం యొక్క అంత్యదిశ ఇది. ఇంకా చెప్పాలంటే "తన వెనుకనున్న వంతెన మార్గాన్ని అతడు కాల్చివేశాడు" అని చెప్పవచ్చు.

### మోషే యొక్క నిర్ణయం "విశ్వాసం" మీద ఆధారపడినది

మోషే తీసుకున్న నిర్ణయాన్ని ఎవరన్నా తీసుకోగలరా? ఇది *విశ్వాస* ములముగా చేయబడినది.

(1) ఇది ఇంటిలో ఆరంభమైన విశ్వాసం (23 వ.). మోషే తల్లి అతనికి దాదిగా ఉందన్న విషయాన్ని గమనించండి (నిర్గమకాండము 2:7-10).

(2) దేవున్ని ఆయన ప్రజలమధ్య కనుగొనే విశ్వాసమిది (24 వ.). "ప్రియమైన ఐగుప్తీయులకంటే విసిగించే ఇశ్రాయేలీయులనే మోషే ఎన్నుకున్నాడు" అని ఒకరు అన్నారు. మతంలోని లోటుపాట్లను వెదకడానికి అనేకమంది ప్రయత్నిస్తుంటారు. దేవుడు, మరియు ఆయన ప్రజలు ఉన్న స్థలమును గూర్చి కనుగొనుట అవసరం.

(3) ఈ జీవితము యొక్క నిజమైన ఆకర్షనియ స్వభావమును చూచిన విశ్వాసమిది (25ఎ వ.). లోకపు భోగములు "గతించిపోతాయి." మోషే "జీవితాన్ని దూరదృష్టితో" చూశాడు. మనం అదే నేర్చుకోవాలి.

(4) నమ్మకస్థులైన వారికి బహుమానమును ఇచ్చే దేవునిగా ఆయనయందు నమ్మికయుంచే విశ్వాసం ఇది (26 వ.).

(5) దేవుడు ఆయన ప్రణాళిక యందు కేంద్రీకృతమైన విశ్వాసం ఇది (27 వ.). జయము విషయంలో భరోసా ఇచ్చే విశ్వాసం ఇది (28 వ.). మోషే "పస్కాను ఆచరించినప్పుడు," ఇది ఎన్నటికీ ఆచరించదగ్గ పండుగ అని ఇశ్రాయేలీయులకు చెప్పాడు (చూడు నిర్గమకాండము 12:24). వారు ఐగుప్తులోనుండి క్షేమంగా బయటకు వెళతారని చెప్పిన సూచన ఇది!

(6) చివరిగా, ఇతరులలోనూ విశ్వాసాన్ని రగిలించిన విశ్వాసం ఇది (29 వ.).

### ముగింపు

మోషే మంచి నిర్ణయమే తీసుకున్నాడా? పురాతన ఫరోలను సందర్శించాలంటే మీరు దుమ్ము కొట్టుకున్న మ్యూజియములను దర్శించాలి కానీ మోషే మాత్రం అనేక కోట్ల హృదయాల్లో సజీవంగానున్నాడు. అంతేగాకుండా అతడు దేవుని సన్నిధిలోనున్నాడు.

అనేకమంది తమ జీవితాలలో అడ్డు దారుల్లో ఉన్నారు. ఇది నిర్ణయం తీసుకోవాల్సిన సమయమా? అలా అయితే మీరు మంచి నిర్ణయం తీసుకునేటట్లు, అలాగే తాత్కాలికమైన ఈ లోకపు ప్రాధాన్యతల కంటే, దివ్యమైనవాటిని దృష్టియుంచునట్లు దూరదృష్టితో నిర్ణయం తీసుకునేటట్లు నేను మీకోసం ప్రార్థిస్తున్నాను.

---

సూచన

[1]"విడవడం" మరియు "వదులుట" (*kataleipo*) అను పదాలు గ్రీకు పదం "విడిచి పెట్టడం" అన్న అర్థాన్నిస్తుంది. ఈ వాక్యంలో ఇది పూర్తిగా విడిచిపెట్టడం అన్న అర్థానిస్తుంది. (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 362.)